PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శుక్రవారం FRIDAY 13.6.2025 | కరీంనగర్ KARIMNAGAR | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 349 ‖ వెల (Price) రూ.6.50 | పేజీలు: 14 Pages: 14

శుక్రవారం, సూర్యోదయం: 5-41, సూర్యాస్తమయం: 6-51. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ పగలు 3-19 వరకు. నక్షత్రం: పూర్వాషాఢ రాత్రి 11-20 వరకు. వర్జ్యం: ఉదయం 8-05 నుంచి ఉదయం 9-46 వరకు. రాహుకాలం: ఉదయం 10-37 నుంచి పగలు 12-16 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-42 నుంచి పగలు 1-34 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-15 నుంచి రాత్రి 7-57 వరకు.



## మృత్యు విహంగం మహా విషాదం

**ఎప్పుడు, ఏం జరిగింది?**

ముహూర్తం

- 1.39 గంటలు: విమానం టేకాఫ్
- 1.39.50 గంటలు: 825 అడుగుల ఎత్తులోకి విమానం
- 1.40 గంటలు: 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ మిస్సింగ్
- 1.41 గంటలు: చెట్టును తాకి బిల్డింగ్‌లపై కుప్పకూలిన విమానం

ప్రమాద సమయంలో విమానం ఇలా..

- ఎత్తు: భూమికి 625 అడుగులు
- వేగం: 174 నాట్స్ (గంటకు 322 కిలోమీటర్లు)
- ఇంధనం: 1.25 లక్షల లీటర్లు







అహ్మదాబాద్‌లో విమానం కుప్పకూలడంతో బీజే మెడికల్ కళాశాల హాస్టల్ భవనం చుట్టూ కమ్ముకున్న పొగలు

# గాల్లోంచి రాలి..

## గుజరాత్‌లో ఘోర విమాన ప్రమాదం

# పిడుగులా పేలి..

- అహ్మదాబాద్‌లో ఘోర దుర్ఘటన
- జనావాసాలపై కూలిన బోయింగ్ డ్రీమ్‌లైనర్ 787-8
- బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంలోకి చొచ్చుకొచ్చిన విమానం
- మృతుల్లో 61మంది విదేశీయులు, 13 మంది చిన్నారులు
- సాంకేతిక లోపాలే ప్రమాదానికి కారణమని ప్రాథమిక అంచనా
- ప్రమాదంతో నివ్వెరపోయిన దేశం
- రాష్ట్రపతి, ప్రధానమంత్రి సహా పలువురు ప్రముఖుల దిగ్భ్రాంతి
- శోకతప్త కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించిన కేసీఆర్
- మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున టాటా గ్రూప్ పరిహారం
- మోదీ, అమిత్‌షా రాజీనామా చేయాలి: సుబ్రమణ్యస్వామి

## 265 మందికి పైగా దుర్మరణం

### టేకాఫ్‌లోనే కుప్పకూలిన ఎయిరిండియా విమానం

### మృతుల్లో 241 మంది ప్రయాణికులు, సిబ్బంది

### మెడికల్ కాలేజీపై పడటంతో మరో 24 మంది మృతి

నింగిని ముద్దాడబోతున్నామన్న ఆనందంలో పైనున్న విమానంలోని ప్రయాణికులు! వేడి వేడి కిచిడీ రైస్ తిందామని కింద హాస్టల్‌లో సిద్ధమైన విద్యార్థులు! రెప్పపాటులో వారి జీవితాలు అర్ధాంతరంగా ముగిశాయి. విమానయానం.. విషాద గమ్యంగా మారింది. విమానం కుప్పకూలడంతో ఆ శకలాలు.. కింద భోజనానికి సిద్ధమైన వైద్య విద్యార్థులపై నిప్పుల వర్షంగా కురిశాయి. ప్రపంచ విమానయాన చరిత్రలోనే ఘోర విషాదాల్లో ఒకటిగా చెప్తున్న ఈ దుర్ఘటనలో 241 మంది ప్రయాణికులు, 24 మందికి పైగా స్థానికులు మృత్యుఒడికి చేరారు.

గురువారం అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన రెండు నిమిషాలకే సాంకేతిక సమస్యతో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ సహా 265 మంది దుర్మరణం చెందారు. 61 మంది విదేశీ ప్రయాణికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదవార్తతో యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైంది.



బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంలోకి చొచ్చుకెళ్లిన విమానం.. లంచ్ సమయంలో ప్రమాదం జరగడంతో మెస్‌లో భీతావహదృశ్యం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): గుజరాత్‌లో ఘోర విషాదం చోటు చేసుకొన్నది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన 2 నిమిషాల్లోనే కుప్పకూలింది. గురువారం మధ్యాహ్నం జరిగిన ఈ దుర్ఘటనలో 241 మంది విమాన ప్రయాణికులు సహా మొత్తం 265 మంది మృతి చెందారు. మృతుల్లో గుజరాత్ మాజీ సీఎం, బీజేపీ సీనియర్ నాయకుడు విజయ్ రూపానీ కూడా ఉన్నారు. విమానాశ్రయం సమీపంలోని మేఘానీ నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలోని బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై విమానం కూలిపోయినట్టు అధికారులు తెలిపారు. మధ్యా హ్నం హాస్టల్‌లో భోజనం చేస్తున్న వైద్య విద్యార్థులపై విమాన

› 10వ పేజీలో



## మృత్యుంజయుడు

### చావు కోరల్లోంచి నడుచుకుంటూ వచ్చిన ఒకే ఒక్కడు

- సీట్ నంబర్ 11ఏ ప్యాసింజర్ సేఫ్
- విమాన దుర్ఘటన నుంచి బయటపడ్డ లండన్‌వాసి రమేశ్ విశ్వాస్‌కుమార్

*అహ్మదాబాద్, జూన్ 12: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో కూలిపోయిన ఎయిరిండియా బోయింగ్ ఏ-171లో ప్రయాణిస్తున్న 242లో ఒకరైన రమేశ్ విశ్వాస్ కుమార్ బుచ ర్వాడ త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడి మృత్యుంజయుడిగా నిలిచారు. బ్రిటిష్ జాతీయుడైన 38 ఏండ్ల*

› 11వ పేజీలో




### విజయ్ రూపానీ దుర్మరణం

ఎయిరిండియా ప్రమాదంలో గుజరాత్ మాజీ సీఎం మృతి

---


### పిడుగుపాటుకు ఆరుగురి మృతి

ఆదిలాబాద్ జిల్లాలో విషాదం › 7



### ఆరు రోజులు వర్షాలు

- చురుకుగా కదులుతున్న నైరుతి రుతుపవనాలు › 7
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసిన ఐఎండీ




## గల్లీలో దందాలు ఢిల్లీలో దండాలు

### రేవంత్‌ను నమ్మితే కాంగ్రెస్ ఖతమే : వేముల



- సీఎం రేవంత్‌రెడ్డి, బీజేపీ ఒక్కటే
- బీజేపీ ఎంపీలను గెలిపించడం కోసమే వీక్ అభ్యర్థులను నిలబెట్టిన రేవంత్‌రెడ్డి
- 8 మంది బీజేపీ ఎంపీల్లో ఏడుగురిని గెలిపించిన ఘనత ఆయనకే దక్కింది
- బీజేపీ ఎంపీలున్న చోట మంత్రులు ఏరి!
- ఓటుకు నోటు కేసు ఎటు పోయింది?
- రేవంత్‌ను నమ్ముకుంటే కాంగ్రెస్ ఖతమే
- కేసీఆర్ తెలంగాణకు ఆత్మ: వేముల › 2

# భారీ ప్రక్షాళన!

### 36 మంది ఐఏఎస్‌లతోపాటు నలుగురు నాన్ క్యాడర్ అధికారుల బదిలీ

- రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శిగా లోకేశ్‌కుమార్.. నవీన్‌మిట్టల్ బదిలీ
- స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌గా నవీన్ నికోలస్
- టూరిజం కార్పొరేషన్ ఎండీపై వేటు
- సీపీఆర్వోగా జీ మల్సూర్ నియామకం
- ఏడు జిల్లాల కలెక్టర్లకూ స్థానచలనం
- సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు



లోకేశ్‌కుమార్



సీపీఆర్వోగా మల్సూర్

హైదరాబాద్, జూన్ 12 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం భారీ సంఖ్యలో ఐఏఎస్‌లను బదిలీ చేసింది. జిల్లా కలెక్టర్లు, పలు శాఖల హెచ్‌వోడీలతో కలిపి ఒకేసారి 36 మంది ఐఏఎస్‌లకు స్థానచలనం కల్పించింది. వీరితోపాటు నలుగురు నాన్ క్యాడర్ అధికారులను కూడా బదిలీ చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీచేశారు. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న నవీన్ మిట్టల్‌ను బదిలీ చేసింది. ఆయనను విద్యుత్తు శాఖ ముఖ్య కార్యదర్శిగా నియమించింది. ఆయన స్థానంలో రెవెన్యూ శాఖ కార్యదర్శిగా లోకేశ్‌కుమార్‌ను నియమించింది. సీపీఆర్వోగా

› 9వ పేజీలో

## వరి ఎందుకు వేస్తున్నరు?



రైతులను కించపరిచేలా నాగర్ కర్నూల్ కలెక్టర్ వ్యాఖ్యలు

- ధాన్యం పేరుతో చెత్త తీసుకొస్తున్నరు
- మిల్లర్లు నాణ్యత చూసి కట్ చేస్తార్లే..!
- మిల్లర్లపై చర్యలు తీసుకోకుండా ఉల్టా రైతులనే గద్దించిన కలెక్టర్ › 7
- కొనుగోళ్లలో కోతలు వద్దని వినతిపత్రం ఇచ్చేందుకు వస్తే నిర్లక్ష్యపు సమాధానం



### మెట్రో రెండో దశకు బ్రేక్!

- ఫలక్‌నుమా, చార్మినార్ వద్ద పనులు ఆపండి › 7
- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

### 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే మహిళలకు 33% రిజర్వేషన్లు!



- జన, కులగణన పూర్తయ్యాక డీలిమిటేషన్
- ఆ తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు
- కేంద్ర ప్రభుత్వం యోచన
- జనాభా ప్రాతిపదికన పునర్విభజనను వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు › 12

## తుపాకి గురిపెట్టి దోపిడీ



హైదరాబాద్ కొంపల్లిలో దొంగతనం జరిగిన లక్ష్మి కిరాణా స్టోర్

- కొంపల్లిలో కిరాణాషాపులో ఐదులక్షలతో పరారీ
- గతంలోనూ 10 లక్షల విలువైన వస్తువులు, వ్యాన్ చోరీ
- వరుస నేరాలతో స్థానికుల ఆందోళన

కుత్బుల్లాపూర్, జూన్ 12: హైదరాబాద్ కొంపల్లిలోని లక్ష్మి హోల్‌సేల్ కిరాణాషాపులో భారీ చోరీ జరిగింది. బుధవారం రాత్రి దుకాణం మూసివేసే సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు ఆగంతకులు గన్‌తో బెదిరించి, డబ్బుల బ్యాగు లాక్కుని వెళ్లారు. హఠాత్పరిణామంతో ఉలిక్కిపడ్డ దుకాణం

› 9వ పేజీలో

### రాజోళి ఎస్సై వీఆర్‌కు అటాచ్

- భూవివాదం, ఇథనాల్ ఫ్యాక్టరీ విషయంలో అక్రమ కేసులు
- ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బాధిత రైతుల ఫిర్యాదు › 7
- ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నతాధికారులు




› 7

### అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

- దిగుబడులు రాక ఆందోళన
- అప్పులు తీర్చలేక బలవన్మరణం
- హనుమకొండ జిల్లాలో విషాదం